



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
మంగళవారం | 13 మే 2025
పేజీలు 8

# జయహో జవాన్

## -అసలైన సెలబ్రెటీ లు సైనికులే

## -సైనిక కుటుంబాలకు అన్ని ఉచిత పథకాలు అమలు చెయ్యాలి,,,

## -సరిహద్దు హీరోలకు సమాజంలో వీఐపీ హెూదా కల్పించాలి,,,



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** జయహెూ జవాన్,, ఇప్పుడు ఎక్కడ చూసినా సైనికుల త్యాగాలను వారి పోరాట పటిమను అందరూ కొనియాడుతున్నారు. ఇండియా పాకిస్తాన్ మధ్య జరిగిన పోరాటంలో భారతదేశంలో పాకిస్తాన్ దారులు చేరకుండా ఎలా కాపాడారో, అదే దాడుల్లో ప్రాణాన్ని కూడా బలంగా పెట్టి ఎలా శత్రుదేశాన్ని దేశ ప్రజలపై దాడి జరగకుండా ఆపారో దేశ ప్రజలు చూశారు. అయితే కేవలం యుద్ధాలు జరిగినప్పుడు తప్ప మిగిలిన సమయంలో దేశ సరిహద్దుల్లో పనిచేస్తున్న సైనికులకు మనం ఎటువంటి మర్యాద ఇస్తున్నామని ఆలోచిస్తే మాత్రం అనేకమంది సిగ్గుపడవలసిన పరిస్థితి. ఎందుకంటే దేశ మొత్తానికి అసలైన హీరోలు, సెలబ్రిటీలు సైనికులే. అలాంటి సైనికులకు దేశం లోపల మాత్రం ఎటువంటి ఆదరణ లభించడం లేదనీ పలువురు సైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా దేశం కోసం ప్రాణాలు అర్పించేందుకు సిద్ధమై సరిహద్దులో దేశ ప్రజల కోసం కాపలాకాస్తున్న సైనికులు తిరిగి ఇంటికి వచ్చేవరకు వారి ప్రాణానికి గ్యారెంటీ లేదు. అయితే సామాన్యుల మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వాలు వారిని చూస్తుండడం పట్ల పలువురు సైనికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎంత చేసినా తక్కువే,,,**

దేశ భద్రత కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రాణాలు అర్పించేందుకైనా సిద్ధంగా ఉన్నా సైనికులకు అన్ని పథకాలతో పాటు , కుటుంబానికి భరోసా కల్పించాల్సిన అవసరం ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని పలువురు తెలియజేస్తున్నారు. అసలైన సెలబ్రిటీలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించడం మంచి పద్ధతి కాదని, ప్రతి రాష్ట్రం సైనిక కుటుంబాలకు పండు మినహాయింపు తో పాటు, ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉచిత రవాణా, ఉచిత పథకాలు అమలు చేయాలని, అలాగే

మిగతా 2లో



# పుల్లంపేటలో కస్తూరి ఆత్మీయ సమావేశం

## - హాజరైన పలువురు టిడిపి సీనియర్ నాయకులు,,,

## - పార్టీ బలోపేతంపై చర్చ,,,

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం అనంతంపల్లిలో మాజీ టిడిపి రైల్వే కోడూరు ఇంచార్జ్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ్ నాయుడు టిడిపి సీనియర్ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.సోమవారం సాయంత్రం అనంతంపల్లి టిడిపి నాయకులు మురళి రెడ్డి ఇంటి వద్ద తేనేటి విందుకు

మిగతా 2లో





# కలెక్టర్ కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన మంత్రి మండిపల్లి

**రాయచోటి,మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల కష్టాలు వింటూ. వినతులు స్వీకరిస్తూ ముందుకు వెళుతున్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మంత్రివర్యుల సమావేశం పూర్తయిన తర్వాత జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జులను మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితులు సమర్పించిన ఆర్జీలను మంత్రి ఓపికగా విని వాటి పరిష్కారానికి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. దీంతో ప్రజలు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీభువనగిరిపల్లె లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

## -చమర్తికీ పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు,ఉత్సవ కార్యనిర్వాహక సభ్యులు

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట మండలం భువనగిరి పల్లె లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక పూజలు

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
మంగళవారం
13 మే 2025

## జయహో జవాన్

(మొదటి పేజీ తరువాయి)ప్రభుత్వం ద్వారా సైనిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను తొలగించేలా సబ్సిడీ అందించాలని, అలాగే భారతీయ సైన్యం లో పనిచేసే కుటుంబాలకు రాష్ట్ర పరిధిలో కల్పించే ఉద్యోగాలు రిజర్వేషన్ కల్పిస్తే నిజమైన సైనికులకు రాష్ట్ర ప్రభుత్వాలు భరోసాగా నిలవవచ్చని అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి సైనికులను ప్రత్యేకంగా గుర్తించి వారి కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని సైనికులు కోరుతున్నాను. దేశ రక్షణ కోసం ప్రజల కోసం ప్రాణాలర్పిస్తున్న సైనికులకు ఎంత చేసినా తప్పు లేదని, అందుకే ప్రతి సైనికుడికి భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరు రుణపడి ఉండాలని పలువురు తెలియజేస్తూ జయహో జవాన్ అంటూ కీర్తిస్తున్నారు.

## అంకాలమ్మ దేవత ఊరేగింపు మహోత్సవం

**-ఉప సర్పంచ్ తోట శివ సాయి**




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని పాత బజారు నందు వెలసిన అంకాలమ్మ దేవత తిరుణాల మహోత్సవ మూడవ రోజున నిర్వహించిన రక్త కపిలి మరియు పెద్ద ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా తోట కుటుంబ సభ్యులు కలయికతో నిర్వహిస్తున్నారు. ఈ మే 9 నుండి 13వ తేదీ వరకు నిర్వహించు తిరుణాల మహోత్సవ కార్యక్రమం మూడవ రోజున దేవాలయంలో అత్యంత వైభవోపేతంగా ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 12 నుండి రాత్రి 8 వరకు జరుగుతుందని కార్యనిర్వాహకులు రైల్వే కోడూరు ఉపసర్పంచ్ తోట శివ సాయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా భక్తుల కు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు ముఖ్యంగా సోమవారం సాయంత్రం 8 గంటలకు అమ్మవారు ఊరేగింపు అద్భుతంగా ఉంటుందని తోట శివ సాయి విలేకరులకు తెలిపారు భక్తులు మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల నుండి విరివిగా వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని పేర్కొన్నారు.

## వైభవంగా శివ పార్వతుల కళ్యాణం



**వీరబల్లి, మేజర్ న్యూస్:** దైవ చింతనతో ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందుతుందని విఆర్డియెస్ సురేంద్రారెడ్డి అన్నారు. సోమవారం మొలకల పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ హరి హరాదుల తిరునాల సందర్భంగా హరి హరాదుల దేవస్థానంలో శివ పార్వతుల, శ్రీ లక్ష్మి నారాయణ స్వాముల వారి కళ్యాణం ఆలయ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు గాలివీటి వీరానాగిరెడ్డి, బరోడా బ్యాంక్ రీజనల్ మేనేజర్ పోలు అమరనాథ్ రెడ్డి, ప్రముఖ ఆర్థో డాక్టర్ విశ్వకిరణ్ రెడ్డి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలివీటి విజయ భాస్కర్ రెడ్డి, సిరిగిరి కులాయి రెడ్డి,వేద పండితులు రాము స్వామి, ఆలయ కమిటీ నిర్వాహకులు ధర్మారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.






## శ్రీభువనగిరిపల్లె లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

(మొదటి పేజీ తరువాయి)నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం , స్వామివారి తీర్థ ప్రసాదాలను చమర్తికి అందజేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి కృపా కటాక్షం, రాజంపేట ప్రాంత ప్రజలపై కలిగి ఉండాలని భగవంతుని ప్రార్థించనన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ కార్యనిర్వాహక సభ్యులకు తెలియజేశారు.అంతకుముందు ఆలయ అర్చకులు చమర్తి జగన్ మోహన్ రాజు కి పూర్ణకుంభ స్వాగతం పలకగా,ఆలయ కార్యనిర్వాహక సభ్యులు మంగళ వాయిద్యాల మధ్య వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ ముఖ్య నాయకులు,ఆలయ కార్యనిర్వాహకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పుల్లంపేటలో కస్తూరి ఆత్మీయ సమావేశం



(మొదటి పేజీ తరువాయి)హాజరై, పలువురు టిడిపి నాయకులతో కస్తూరి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత పుల్లంపేట మండలంలోని అనేకమంది సీనియర్ టిడిపి నాయకులు కలవడం చాలా ఆనందంగా ఉందని, వైకాపా అరాచక పాలనకు ఎదురెల్లి పోరాటం చేసిన ప్రతి టిడిపి నాయకుడు ఒక సైనికునిలా ఉన్నారని, కష్టపడ్డ ప్రతి ఒక్కరికి అధిష్టానం తగిన గుర్తింపు ఇస్తుందని, భవిష్యత్తులో రాబోయే స్థానిక ఎన్నికలలో టిడిపి పార్టీ గెలుపుకు కృషి చేయాలని, ప్రతి నాయకునికి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, భవిష్యత్తులో కలిసికట్టుగా పనిచేసి పుల్లంపేట మండలంలో టిడిపి బలోపేతానికి కృషి చేయాలని, తెలుగుదేశం పార్టీ ప్రతి నాయకుని కార్యకర్తకి గుర్తింపు తెచ్చిన పార్టీ అని, అనేక సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి పార్టీపై హక్కు ఉందని, కావున ప్రతి ఒక్కరూ అధిష్టాన ఆదేశాలు పాటిస్తూ, తెలుగుదేశం జెండా రెపరెపలాడేలా పనిచేయాలని, గ్రామ గ్రామనా పసుపు జెండా ఎగిరేలా పనిచేసే ప్రతి కార్యకర్తకు తాము అండగా ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,విజయకుమార్ చౌదరి, కొండేటి రమణ, అజయ్ బాబు,రొంపిచర్ల మురళి,జనార్దన్ నాయుడు, సుబ్రహ్మణ్యం, నారాయణ నాయుడు, జనార్దన్ నాయుడు, నూకల ఫణీష్ కుమార్, నూకల వెంకటేష్, గండికోట సుబ్బారాయుడు, బాలకుమార్, రవి, నాయడోరి రమణ, విశ్వేశ్వరనాయుడు, కేశవులురెడ్డి, పద్మాకర్ రెడ్డి, మస్తాన్, సుధాకర్ రెడ్డి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టైక్వాండో కలర్ బెల్ట్ పరీక్షలో రైల్వే కోడూరు విద్యార్థుల ప్రతిభ




**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్:** ఏప్రిల్ 26వ తేదీన తిరుపతిలోని గిరిజన భవన్, బైరాగి పట్టెడ ఆర్చ్, అన్నమయ్య సర్కిల్ ప్రాంగణంలో ద రాక్ ఫైటర్స్ టైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో టైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ ఘనంగా నిర్వహింపబడింది. సోమవారం కోడూరు పట్టణంలోని ఎస్కె స్పోర్ట్స్ అకాడమీ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు బెల్టు మరియు సర్టిఫికెట్లు లిరైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేయబడినాయి. ఈ సందర్భంగా ముక్కా సాయి వికాస్ మాట్లాడుతూ పిల్లల శ్రమ అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎస్కె స్పోర్ట్స్ అకాడమీ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమినేతలు పాల్గొన్నారు.



## అపర్ణ హాస్పిటల్‌ను సందర్శించిన మంత్రి మండిపల్లి

**రాయచోటి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు సోమవారం రాయచోటి పట్టణంలోని బ్రాహ్మణవీధిలో నూతనంగా నిర్మించిన అపర్ణ హాస్పిటల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ అపర్ణ హాస్పిటల్ నిర్వాహకులు పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి రాబోయే రోజులలో ఈ హాస్పిటల్ దినదిన అభివృద్ధి చెందాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు అపర్ణ హాస్పిటల్ నిర్వాహకులు పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ దేవత ఊరేగింపు మహోత్సవం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని పాత బజారు నందు వెలసిన అంకాలమ్మ దేవత తిరుణాల మహోత్సవ మూడవ రోజున నిర్వహించిన రక్త కపిలి మరియు పెద్ద ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా తోట కుటుంబ సభ్యులు కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నారు. ఈ మే 9 నుండి 13వ తేదీ వరకు నిర్వహించు తిరుణాల మహోత్సవ కార్యక్రమం మూడవ రోజున దేవాలయంలో అత్యంత వైభవోపేతంగా ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 12 నుండి రాత్రి 8 వరకు జరుగుతుందని కార్యనిర్వాహకులు రైల్వే కోడూరు ఉపసర్పంచ్ తోట శివ సాయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ముఖ్యంగా సోమవారం సాయంత్రం 8 గంటలకు అమ్మవారు ఊరేగింపు అద్భుతంగా ఉంటుందని తోట శివ సాయి విలేకరులకు తెలిపారు. భక్తులు మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల నుండి విరివిగా వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని పేర్కొన్నారు.

## పాడి పశువుల కోసం దానా పంపిణీ

**చిన్నమండెం మేజర్‌న్యూస్:** మండలంలోని బోనమాల గ్రామ పంచాయతీ పరిధిలో రైతుల పాడిపశువుల కోసం ఫీడ్ (దాణా) కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమంలో రవాణా క్రీడా మరియు యువజన వ్యవహారాల మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారి సహకారంతో నిర్వహించబడింది. ఒక్కో 50 కేజీల మూటను కూటమి ప్రభుత్వ సహకారంతో 50% సబ్సిడీపై రైతులకు అందజేశారు. దాంతో, రైతులు ఈ ఫీడ్‌ను కేవలం రూ.600కి పొందారు. ఈ కార్యక్రమంలో బోనమాల గ్రామ టీడీపీ నాయకులు వెంకట రమణ రెడ్డి, ఆనంద్ రెడ్డి గిరిబాబు పొలిమేరపల్లి రవీంద్ర నాథ్ రెడ్డి, అమరేంద్ర నాయుడు మరియు గ్రామ ప్రజలు సభాగంగా పాల్గొన్నారు.

# ఆర్‌డిఎస్ స్కీం ద్వారా గ్రామాల్లో 24 గంటలు మెరుగైన విద్యుత్

**-ప్రజలకు ఇబ్బంది లేకుండా కరెంటు పోల్లు నాటాలి**

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**-ఆర్డీఎస్ స్కీం ప్రోగ్రెస్ పెంచాలి -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**




**రాయచోటి,మేజర్ న్యూస్:** ఆర్ డి ఎస్ స్కీం ద్వారా గ్రామాలలో 24 గంటలు మెరుగైన విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి ఆర్డీఎస్ స్కీం పై ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామానికి ఆర్డీఎస్ స్కీం ద్వారా త్రీఫేస్ కనెక్షన్ ఇచ్చి 24 గంటలు మెరుగైన విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో జరుగుతున్న ఆర్డీఎస్ స్కీం వేగవంతం చేసి త్వరితన పూర్తి చేయాలని మంత్రివర్యులు సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ స్కీం నిర్వహణలో ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు. ఆర్డీఎస్ స్కీం అమలు చేయడం వల్ల గ్రామాలలో చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అంతేకాక గ్రామాలకు త్రీఫేస్ సప్లై ఇవ్వడం వల్ల ఎర్త్ సమస్యలు రాకుండా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చునన్నారు. గతంలో ప్రజలు లో వోల్టేజ్ సమస్య వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ఇక నుంచి లో వోల్టేజ్ సమస్య ఉండమన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ఆర్డీఎస్ స్కీం ద్వారా మారుమూల గ్రామాలలో సైతం చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు పొందవచ్చునన్నారు. ఈ స్కీం ప్రోగ్రెస్ పెంచి త్వరగా పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందులో భూ సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చునన్నారు. కరెంటు పోల్లు వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా నాటించాలన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయకుండా ఆర్డీఎస్ స్కీంను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇకనుంచి ప్రతి గ్రామంలో త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి 24 గంటలు గ్రామాలకు మెరుగైన విద్యుత్తు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, పవర్ గ్రిడ్ డిజిఎం కిరణ్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఈఈ కన్స్ట్రక్షన్ శ్రీనివాసరెడ్డి, రాజంపేట, మదనపల్లె, ఈ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# నిఖార్సయిన పసుపు సైనికుడు బాలమాలి శేఖర్

**- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా కితాబు**

**- కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : నిఖార్సయిన పసుపు సైనికుడు బాలమాలి శేఖర్ అని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. ఆదివారం రాత్రి కూటమి నాయకుల సమక్షంలో బాలమాలి శేఖర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి ఎమ్మెల్యేతోపాటు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ బాలమాలి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ నిరంతరం పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. నిరంతరం తన వెన్నంటి ఉంటూ అన్ని కార్యక్రమాల్లో చేదోడువాదోడుగా ఉన్నాడని వెల్లడించారు. కూటమి నాయకులు,కార్యకర్తలను అందరితో ఆప్యాయంగా మెలుగుతూ,నిత్యం చిరునవ్వుతో పలకరించే శేఖర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం బాలమాలి శేఖర్ మాట్లాడుతూ తన అభిమాన నాయకుడు,ప్రజల మనిషి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సుకై పరితపించే ఎమ్మెల్యేతో కలిసి పనిచేయడం గర్వంగా ఉందన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేకి,కూటమి నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మిట్స్ లో విదేశీ విద్యకు స్కాలర్‌షిప్స్ లభ్యతపై అవగాహన

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని ఇంగ్లీష్ మరియు విదేశీ భాష విభాగాం వారు సోమవారం ఐఈఎల్ఎస్ మరియు విదేశాలలో చదువుకోవడానికి స్కాలర్‌షిప్‌ల లభ్యతపై కళాశాల క్యాంపస్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సెషన్ యొక్క ప్రాథమిక లక్ష్యం ప్రపంచ కెరీర్ మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం,ప్రామాణిక పరీక్షలు మరియు స్కాలర్‌షిప్ మార్గాల ద్వారా లభించే అంతర్జాతీయ విద్యా అవకాశాల గురించి అవగాహన కల్పించడం జరిగిందని విభాగాధిపతి సమీనా అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సనుగా ఎ.అనిల్ కుమార్,ఆర్వ మేనేజ్మెంట్ సర్వీస్ హైదరాబాద్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వివిధ విభాగాలలోని విద్యార్థులు ప్రపంచ విశ్వవిద్యాలయాలు,ప్రభుత్వ సంస్థలు మరియు ప్రైవేట్ సంస్థలు అందించే స్కాలర్‌షిప్స్ గురించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థి యొక్క ప్రపంచ ప్రొఫైల్‌ను రూపొందించడంలో బాషా ప్రావీణ్యం చాలా ముఖ్యమని,కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు సాఫ్ట్ స్కిల్స్ యొక్క ప్రాముఖ్యత ఎంతైనా అవసరమన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు బలమైన విద్యా ట్రాక్ రికార్డ్ ఉన్న ఆర్థికంగా సవాలు చేయబడిన నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థుల కోసం రూపొందించబడిన విద్యా రుణాలు గురించి మరియు ప్రభుత్వ సంస్థలు ఇచ్చే స్కాలర్షిప్పులపై అవగాహన కల్పించారు. (యుఎస్),(యుకె),కెనడా, ఆస్ట్రేలియా,జర్మనీ మరియు ఇతర దేశాలలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలకు దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులకు డాక్యుమెంటేషన్ అవసరాలు, సమయపాలనలు మరియు ఆచరణాత్మక చిట్కాలు అందించారు. విద్యార్థులు ప్రపంచ విద్యా అవకాశాలను అనుసరించడంలో చురుగ్గా ఉండాలని మరియు క్యాంపస్‌లో అందుబాటులో ఉన్న వనరులు మరియు మార్గదర్శకత్వాన్ని ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులు ప్రపంచస్థాయిలో పరిశోధనలపై మరియు కెరీరుపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమార్,ఆర్వ మేనేజ్మెంట్,హైదరాబాద్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ సమీనా తదితరులు పాల్గొన్నారు.



# పాడిరైతులకు వరం కరువుదాణా

– తంబళ్లపల్లి ఇంచార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి




**కురబలకోట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి,ఎస్.టి పాడిరతులకోసం ప్రవేశ పెట్టిన కరువుదాణా పథకం వారికి వరం లాంటిదాని తంబళ్లపల్లి ఇంచార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి అన్నారు. సోమవారం కురబలకోట పశువైద్య కేంద్రం నందు కరువుదాణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి,ఎస్.టి పాడి రైతులకు సగం ధరకే దాణాను అందించనుందన్నారు.పాడి పై ఆధారపడి బ్రతికే వీరికోసం పాడి పశువులను సంరక్షించుకోవాలన్న ఉద్దేశంతో వీరికోసం ఈ పథకాన్నీ కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు.దీంతో రూ.1100/- విలువ చేసే దాణా బస్తాను రాయితీతో రూ.555/- లకే అందిస్తోన్నదన్నారు.ఈ దాణా సరఫరా కార్యక్రమం మూడు నెలల పాటు జరుగుతోందన్నారుప్రతి పాడి రాతుకూ లబ్ది చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.సహాయ సంచారకులు డా.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాడిరైతులకు బృహత్తర పథకం ప్రవేశ పెటిందన్నారు.దీన్ని ప్రతి రైతు సద్వి నియోగం చేసుకోవాలన్నారు.కురబలకోట పశువైద్యాధికారి నవీన్ మాట్లాడుతూ పాడి రైతులకు కరువుదాణా పథకం ఎంతగానో ఉపయోగ పడగలదని అన్నారు.ఇలాంటి పథకాలతో పాడిరైతు లకు మనోధైర్యం నింపగలమని అన్నారు.ఎండాకాలమైనా మే,జూన్ నెలల్లో పశుగ్రాసం కొరతవలన పాడిరైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కో వలసి వస్తోందన్నారు.కరువుదానా వలన రైతులు అలాంటి కష్టాన్ని అధిక మించగలరన్నారు.మండలకన్వీనర్ వై.జి సురేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని ప్రతి పాడి రైతు సద్విని యోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి సమన్వయ కర్త మల్లికార్జున్ నాయుడు,రుద్రబాలకృష్ణ, దాదంవారిపల్లిసర్పంచ్‌వెంకటరమణ రెడ్డి,కురబలకోట మాజీ సర్పంచ్ రాజా రెడ్డి,ముస్తఫా,తుమ్మచెట్లపల్లి సూరి,దామోదర్ రెడ్డి ముడివేడు పశువైద్యాధికారి నవ్యశ్రీ,కార్తీక్, సిద్ధారెడ్డి ,మంజునాథ్, అమరనాథ రెడ్డి లతో పాటు అధిక సంఖ్యలో పాడి రైతులు పాల్గొన్నారు.



# తొలగించిన అన్నమయ్య విగ్రహాలను వెంటనే పునర్నిర్మానం చేపట్టాలి



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** తిరుమల దేవస్థానంలో తొలగించిన అన్నమయ్య విగ్రహం,ఆంజనేయ స్వామి, విగ్రహం వెంటనే పునర్మాణం చేపట్టాలని సోమవారం ఒంటిమిట్ట రామస్వామి దేవాలయంలో అన్నమయ్య జిల్లా జానపద భజన మండలి జిల్లా అధ్యక్షుడు సాంబశివ, ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య లు ఆధ్వర్యంలో కళాకారులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గుడి తిట్టు ప్రతిక్షణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల దేవస్థానంలో ప్రతిష్టించినఅన్నమయ్య ఆంజనేయ స్వామి విగ్రహాలను తొలగించడం జరిగిందని ఇలాంటి దుస్స చర్యలు మానుకోవాలని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు అప్పటినుండి ఇప్పటివరకు విగ్రహాలు ప్రతిష్టించాలని ఆలోచన కూడా వారికి రాలేదన్నారు. పూర్వం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని అన్నమయ్య ఆయన సంకీర్తనలతో స్వామివారిని నిద్రలేపే వారిని అటువంటి అపారమైన భక్తుడి అన్నమయ్య విగ్రహాన్ని తొలగించడం ఎంతవరకు సమంజసమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్పందించి తొలగించిన విగ్రహాలను వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు అంతేకాకుండా ఒంటిమిట్ట రామాలయ స్వామి దేవస్థానంలో భజన కార్యక్రమం కోసం వచ్చిన కళాకారులు స్వామివారికి ఉచిత సేవ చేసి తమ భక్తిని చాటుకుంటున్నారని కళాకారులకు ప్రభుత్వంగుర్తింపు ఇవ్వాలని విశ్రాంతి తీసుకునేందుకు వసతి గదులను ఏర్పాటు చేయాలని, అలాగే కళాకారులకు బస్సు చార్జీలు చెల్లించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళా కారుల సంఘం నాయకులు నాగయ్య, చెన్నమ్మ, చిట్టెమ్మ, గంగులమ్మ, ఓగులమ్మ,చిన్నక్క,భారతి అచ్చమ్మ, లక్ష్మమ్మ, నరసింహులు, పెంచలయ్య, రవి పాల్గొన్నారు.

# భారత సైనికుల విజయానికి ప్రత్యేక పూజలు




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** జనసేన నాయకత్వం నుంచి భారత సైనికుల విజయానికి ప్రత్యేక పూజలు రైల్వే కోడూరు నుండి పలముదిర్ చోళై దేవస్థానానికి ప్రయాణం,జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు, భారత్ పై పాకిస్తాన్ చేస్తున్న యుద్ధ దాడికి ప్రతిగా జరుగుతున్న "ఆపరేషన్ సింధూర్" సంద ర్భంగా భారత సైనికుల విజయం కోసం ప్రత్యేకపూజలు నిర్వహించేందుకు పుణ్యక్షేత్రాలను సందర్శించే కార్యక్రమం చేపట్టబడింది. ఈ క్రమంలో, తమిళనాడు రాష్ట్రం మధురై జిల్లాలో ప్రసిద్ధమైన "పలముదిర్ చోళై" దేవస్థానంలో మన సైనికుల బలానికి దైవ ఆశీర్వాదం లభించాలనే తలంపుతో, అలాగే వీరమరణం పొందిన సైనికుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్ర మంలో రైల్వే కోడూరు నియోజకవర్గం నుండి ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో, సుమారు 100 మంది జనసేన కార్యకర్తలు పాల్గొంటున్నారు. ఈ యాత్రరైల్వే కోడూరు జనసేనపార్టీకార్యాలయంనుండి ప్రారంభమై, బస్సులు కారుల ద్వారా రోడ్డు మార్గంలో బయలుదేరింది.దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పిస్తున్న సైనికుల కోసం ఈ పూజా కార్యక్రమంఒకవినూత్నఆధ్యాత్మిక ప్రయాణంగా నిలుస్తుందని పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలోరాష్ట్రకార్యదర్శితాతం శెట్టి నాగేంద్రజనసేననాయుకులు పాల్గొన్నారు



# ఘనంగా శ్రీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

– ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని కోటవీధి నందు వెలసిన శ్రీ సాయిబాబా దేవాలయం వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా 20వ వార్డు కౌన్సిలర్ పచ్చిపాల తులసి, టిడిపి సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయిబాబా ఆలయం ఎంతో అద్భుతంగా ఉందన్నారు.ఆ శిరిడి సాయినాధుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలన్నారు. వార్షికోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించారని కితాబు నిచ్చారు.ఆలయఅభివృద్ధికితనవంతు సహాయ,సహకారాలుఅందజేస్తానని తెలి పారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,వార్డు కౌన్సిలర్ తులసీ, రామకృష్ణదేవాలయ పెద్దలు రెడ్డప్పరావు, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వాగ్గేయకారుడు పద కవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమయ్య 617వ జయంతి

**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేటలోని తాళ్లపాకలో వెలసి ఉన్న శ్రీ తాళ్లపాక అన్నమాచార్య విగ్రహానికి 617 వ జయంతి సందర్భంగా పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ తొలి తెలుగు వాగ్గేయకారుడు సాక్షాత్తు కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి పైన 32వేల సంకీర్తనలు రచించి పాడినటువంటి గొప్ప వ్యక్తి శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు మన రాజంపేటలో జన్మించడం మనందరి మహాత్భాగ్యమని అన్నారు గత ఐదు సంవత్సరాల్లో తాలపాక అన్నమాచార్యుల ప్రాజెక్టు డైరెక్టర్ టిటిడి పూర్తిగా నిర్లక్ష్యంగా వహించారని, ఇక్కడ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఈ కూటమి ప్రభుత్వంలో ఒక మంచి రోడ్డు మ్యాప్‌తో తాళ్ళ పాక అభివృద్ధి చెందాలని అధికారుల దృష్టికి స్థానిక సమస్యలన్నిటిని త్వరలో తీసుకుపోతామని వారి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వై సురేష్ రాజు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపగల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కాలుష్య రహిత వ్యవసాయ పద్ధతులను పాటించాలి

– కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల



**కలికిరి మేజర్‌న్యూస్:** రైతులు కాలుష్య రహిత వ్యవసాయ పద్ధతులను పాటించాలని కె.వి.కె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల సూచించారు. కెవికె కలికిరి ఆధ్వర్యంలో మహానంది వ్యవసాయ కళాశాల నాలుగవ సంవత్సరం అగ్రికల్చర్ బి.ఎస్.సి విద్యార్థినీ, విద్యార్థులు కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి ఆధ్వర్యంలో మూడు నెలల శిక్షణ కార్యక్రమానికి గాను కలికిరి, పీలేరు మండలాల్లోని మర్రికుంటపల్లి, బోడుమల్లువారిపల్లి, మిట్టపల్లి గ్రామాల్లో ఫిబ్రవరి నుంచి వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపై అభ్యసించి అవగాహన పొందారు. ఇందులో భాగంగా సోమవారం విద్యార్థినీ, విద్యార్థులు మరికుంటపల్లిలో రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కృషి విజ్ఞాన కేంద్రం, సమన్వయకర్త, డాక్టర్ కె.మంజుల కెవికె నుంచి రైతులకు అందుతున్న తోడ్పాడును తెలియజేశారు. చీడపీడల నివారణకు పురుగుమందుల వాడకాన్ని తగ్గించి కాలుష్య రహిత వ్యవసాయ పద్ధతులు పాటించాలని సూచించారు. ఇందులో భాగంగా జీవ శిలీంద్ర నాశినులైన ట్రైకోడెర్మా, సూడోమోనాస్ ను కెవికె వారి సలహా మేరకు అన్నమయ్య జిల్లాలోని టమాటా, వేరుశనగ రైతులు ఎక్కువగా వాడడం వలన వేరుకుళ్ళులను అరికట్టుతున్నారని తెలిపారు. కొబ్బరిలో సర్పిలాకార తెల్లదోమ నివారణకు వేప సంబందిత మందులను నెలకు ఒకసారి పిచికారి చేస్తూ, అంబాజీపేట పరిశోధన స్థానం అభివృద్ధి చేసిన మిత్ర పురుగులను విడుదల చేయడం వలన నిర్మూలించవచ్చు అని తెలిపారు. కలికిరి మండల వ్యవసాయ అధికారి, మమత మాట్లాడుతూ రైతులు రసాయన పురుగు మందులు, ఎరువులు ఎక్కువ వాడడం వలన భూసారం తగ్గుతుందని, దీనిని అరికట్టడానికి వారికి ఉన్న పొలంలో కొంత భాగంలో సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించడం శ్రేయస్కరమని తెలిపారు. మహానంది వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆర్ ఏ డబ్ల్యూ ఈ పి ప్రోగ్రాం ద్వారా ప్రతి విద్యార్థి వారికి కేటాయించిన గ్రామాల్లోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగిందని మరియు రైతులు పాటించే పద్ధతుల పైన అవగాహన పొందారని తెలిపారు. సేద్య విభాగం శాస్త్రవేత్త సోమశేఖర్ బాబు భూసార పరీక్షల యొక్క ప్రాముఖ్యత గురించి అన్నమయ్య జిల్లాకు అనువైన వరి, వేరుశెనగ, ఆముదం, కంది, అనప, అలసంద, ఉలవ మొదలగు రకాల గురించి వివరించారు. ఉద్యాన విభాగం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు టమాటా రైతులు మార్కెట్ ఒడిదుడుకలను ఎదుర్కోవడానికి టమాటా విలువ ఆధారిత ఉత్పత్తులు చేయడంపై మొగ్గు చూపాలని మరియు కొత్త పంటలైన అవకాడో, కీర దోస లాంటి పంటలను సాగు చేయాలని ప్రోత్సహించారు. సస్యరక్షణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ వై. పీరు సాహెబ్ వేరుశనగలో విత్తన శుద్ధి పద్ధతులను పాటించడం వలన వేరు కుళ్ళు ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. మామిడిలో ఫ్రూట్ కవర్స్ వల్ల చాలా ఉపయోగమని తెలిపారు. పశువైద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ కే నవీన పశు పోషణలో సమతుల్య మేత యొక్క ప్రాధాన్యత గురించి, అనువైన ప్రశుగ్రాస రకాల గురించి వివరించారు. ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ శాంతకుమారి మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ ఆధారంగా పంటలను సాగర సాగు చేసినట్లయితే రైతులకు లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి సమీకృత వ్యవసాయం లాభసాటిదని, మిశ్రమ పంటలు సాగు చేయడం వలన లాభం గురించి తెలియజేస్తూ ఉద్యాన పంటల విలువ ఆధారిత ఉత్పత్తుల ప్రాముఖ్యత గురించి వివరించారు. విస్తరణ విభాగం శాస్త్రవేత్త డా.కె. మాధురి కె వి కె మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు అందిస్తున్న విస్తరణ సేవల గురించి వివరించారు. మర్రికుంటపల్లి అభ్యుదయ రైతులు టమాటా పంటకు సంబందించి విలువాధారిత ఉత్పత్తుల తయారీలో సహకారం కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు వారి అనుభవాన్ని వ్యక్తపరుస్తూ వారికి తోడ్పాటు అందించిన కెవికె సిబ్బందికి రైతులకు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో 48 మంది రైతులు, ఆర్ ఎస్ కే సిబ్బంది, కెవికె సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# విఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలి



**రాజంపేట మేజర్‌న్యూస్ :** రాజంపేట సబ్ డివిజన్ పరిధిలోని విఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవికి విఆర్ఏలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఇటీవల మదనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో వీఆర్ఏల కు పదోన్నతులు కల్పించి వాచ్మెన్ లు, అటెండర్లుగా అవకాశం కల్పించారని, అదేవిధంగా రాజంపేట రెవెన్యూ పరిధిలోని వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. వీఆర్ఏలు అత్యధిక శాతం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సామాజిక వర్గానికి చెందినవారని, వారు చేసిన సేవలుగుర్తించి విద్యార్హతను బట్టి పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మణి, వీఆర్ఏ సంఘం నాయకులు సుధాకర్, మధు, లక్ష్మీకర్, సుండుపల్లి భాష,నందూరు పెంచలయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



## రైతులుపకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండించాలి




**సంబేపల్లి, మేజర్‌న్యూస్:** ఎటువంటిరసాయనిక ఎరువులు వాడకుండా పకృతి వ్యవసాయం తోనే రైతులు పంటలు పండించాలని మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం లో వ్యవసాయ అనుబంధ వెలుగు శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశానికి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రైతులు తమకున్న భూమిలో ప్రకృతి వ్యవసాయం సాగు చేసేలా చూడాలన్నారు. న్యూట్రీ గార్డెన్, నాటుకోళ్ల, గొర్రెలు పెంపకం తదితర వాటితో సమీకృత వ్యవసాయం చేసేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అగ్రికల్చర్ ఏఈఓ మాట్లాడుతూ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లు వారి గ్రామాల్లో ఈ పంట నమోదులో ప్రకృతి వ్యవసాయం చేసే రైతు పంట పొలాలని నమోదు చేయాలన్నారు. తద్వారా మరింత సాగు విస్తీర్ణం పెంచే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సీసీలు వివో ఏలు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ప్రకృతి వ్యవసాయ. ఐసిఆర్పీలు . యూనిట్ ఇన్చార్జులు. ఎంఎ. ఎస్బిడిఏ. డి ఎంఎం టి లు. ప్రకృతి వ్యవసాయ ఆదర్శ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



**ములకలచెరువు,మేజర్‌న్యూస్:** ములకలచెరువుతెలుగుదేశంపార్టీ కార్యాలయం సోమవారం తంబళ్లపల్లె నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు జన్మదిన సందర్భంగా భారీ కేక్ కటింగ్ చేసి ఘనంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాదాసరిపల్లిజయ చంద్రా రెడ్డిమాట్లాడుతూపల్లాశ్రీనివాస్‌రావు తెలుగు దేశం పార్టీకి రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్నారని అన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గసమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, మండలకన్వీనర్లు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ వనితక్లబ్ ఆధ్వర్యంలో అమృత కలశం కార్యక్రమం

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి బాలాలయం నందు సాయంత్రంపేద ఆర్యవైశ్యులకు 12 ప్రతినెల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా ఇస్తున్నటు వంటి అమృత కలశం కార్యక్రమమునకు తేదీ 12.5.2025 నకు దాతలుగా వాక్చర్ల నరసింహ ప్రసాద్ పద్మజ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా దాతలుగా ముందుకు రావడం జరిగినది. అలాగే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి ముందుకు తీసుకెళ్లవలసిందిగా కోరుచున్నాము కార్యక్రమంకు వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు.



# తాకొట్టు పెట్టిన నగలు విడిపించుకునేందుకు అదనపు ఛార్జీలు

– ఇండియన్ బ్యాంకు సిబ్బందిపై ఖాతాదారుల ఆగ్రహం – బంగారం విడిపించుకునేందుకు అదనపు చార్జీలు అవసరం లేదు – బ్యాంకు మేనేజర్ వెల్లడి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజక వర్గం,బి.కొత్తకోట ఇండియన్ బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకునేందుకు అదనపు చార్జీలు వసూలు చేస్తుండడంతో ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బ్యాంకులో బంగారు తాకట్టు పెట్టే సమయంలో నాణ్యత చెక్ చేసేందుకు కార్డుకు రూ.250 తీసుకోవడం ముందునుంచి వస్తున్న ఆనవాయితీగా వస్తోంది.కానీ బంగారు నగలుకు మొత్తం నగదు చెల్లించి విడిపించుకున్నాక బంగారం ఇవ్వడానికి రూ.10 వేలకి రూ.50 చొప్పున అదనంగా వసూలు చేస్తుండడంపై ఖాతాదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఏ బ్యాంకులో లేని విధంగా తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకోవడానికి ఇండియన్ బ్యాంకులో ఎందుకు అదనంగా వసూలు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.ఈ వ్యవహారం అంతా బ్యాంకులోనే జరుగుతున్నప్పటికీ బ్యాంకు అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడంపై ఖాతా దారులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి వడ్డీతో సహా మొత్తం క్లియరెన్స్ చేసి బంగారు ఇచ్చేందుకు ఎందుకు పదివేలకి రూ.50 తీసుకుంటున్నారో విచారించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై బి.కొత్తకోటలోని బ్యాంకు మేనేజరుని వివరణ కోరగా విడిపించుకునే సమయంలో బంగారు ఇచ్చేందుకు రూ.10 వేలకి రూ.50 తీసుకుంటున్న విషయం నాకు తెలియదని,అలా తీసుకున్న విషయం తమ దృష్టికి కస్టమర్లు తీసుకువస్తే స్టోరేజ్ ఉన్న రెండు నెలలు సీసీ ఫుటేజ్ చూసి వారిపై చర్యలు తీసుకుంటామని,అలా బంగారు విడిపించుకునే సమయంలో అసలు,వడ్డీ చెల్లిస్తే చాలని బంగారు ఇచ్చేందుకు అదనపు చెల్లింపులు అవసరం లేదని మేనేజర్ స్పష్టం చేశారు.




## శ్రీశ్రీశ్రీ కంభం లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న కస్తూరి మాచినేని విశ్వేశ్వర నాయుడు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలోని పొందలూరు గ్రామం నందు సోమవారం నాడు జరిగిన లిశ్రీశ్రీశ్రీ కంభం లక్ష్మీ నరసింహ స్వామిలి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాధ నాయుడు శ్రీమతి డా"వరలక్ష్మి, ప్రముఖ వ్యాపారవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు. అనంతరం కస్తూరి విశ్వనాధ నాయుడుని శ్రీమతి డా"వరలక్ష్మి ని అదేవిధంగా ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడుని పెనగులూరు మండల పార్టీ అధ్యక్షులు ఏంజర్ల నారాయణ రెడ్డిరని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాధ నాయుడుతో పాటు పెనగలూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనడం జరిగింది.



## శ్రీశ్రీశ్రీ పెంచల లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న మోహన్ రెడ్డి

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ జేఎంజె కాలేజీ సమీపాన వెలసిన శ్రీశ్రీశ్రీ పెంచల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న టిడిపి మండల పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , పెద్దపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, వారు మాట్లాడుతూ జేఎంజే కాలేజీ సమీ పాన వెలసిన శ్రీశ్రీ శ్రీ పెంచల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కాయ కర్పూరం సమర్పించారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాజాల రవిశంకర్ గౌడ్ స్థానికులు ఆలయ పూజారులు పాల్గొన్నారు



## వైద్యరంగానికి ఫ్లోరెన్స్ నైటింగేల్ తన జీవితాన్ని అంకితం

– జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభుచరణ్



**వాల్మీకిపురం,మేజర్ న్యూస్ :** ఫ్లోరెన్స్ నైటింగేల్ వైద్యరంగానికి తన జీవితాన్ని అంకితం చేశారని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభుచరణ్ అన్నారు.సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1854-56లో క్రిమియాలో ఘోరయుద్ధం జరిగిందని ఆ యుద్ధంలో 18 వేల మంది సైనికులు గాయాలతో మిలటరీ వైద్యశాలలో చేరారన్నారు.ఫ్లోరెన్స్ నైటింగేల్ గాయపడిన సైనికులకు చీకటిలో లాంతరు చేత పట్టుకుని తిరుగుతూ వారికి సపర్యలు చేసి అనేకమంది సైనికుల ప్రాణాలు కాపాడిందన్నారు.గాయపడిన వారికి సరైన సమయంలో సేవలు అందిస్తే వారిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయవచ్చునేది మాత్రమే ఫ్లోరెన్స్ నైటింగేల్ నమ్మిన సిద్ధాంతం అని దానికోసమే ఆమె తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. వైద్యరంగంలో కీలకమైన నర్స్ వృత్తికి గౌరవాన్ని,హుందాతనాన్ని తీసుకొచ్చిన ఘనత ఫ్లోరెన్స్ నైటింగేల్ కే దక్కిందన్నారు. కార్యక్రమం అనంతరం ప్రభుచరణ్‌నర్సులకు స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్‌రవికుమార్,డాక్టర్‌సోని,హెడ్‌నర్స్‌గోవిందమ్మ,నర్సులు సర్తాజ్, సరస్వతి,లావణ్య,సరోజ,శోభన,రత్నకుమారి,నూరానిలు పాల్గొన్నారు.

## వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

– అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు,సిబ్బంది కృషి చేయాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు.సోమవారం వార్డు బాటలో భాగంగా కుమారపురం,గాంధీపురంలో ఆయన అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఇందులో భాగంగా స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డుల్లో మురుగునీటి కాలువలు,వీధిలైట్లు,తాగునీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాలు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అర్జీల ద్వారా వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అధికారులు,టిడిపినాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని తద్వారా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు.అంతకు ముందు ఎమ్మెల్యేకి మాజీకౌన్సిలర్‌రాధమ్మదంపతులుపూలమాల,శాలువాతో ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్,జంగాల వెంకటరమణ,జెసిబి మధుసూదన్ రెడ్డి,రైస్ మిల్ శశి కుమార్,జీవి నాయుడు,ఎమ్మార్పీఎస్ ఆరేటి వాసు,పూలకుంట్ల హరిబాబు,నాయి బ్రాహ్మణ నాయకులు మంజునాథ్ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు మే 20 లోగా నమోదు చేసుకోవాలి

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, పీలేరు మండలంలోని అర్హులైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వం కలిసి అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల కింద మే నెలాఖరులోపు మొత్తం రూ.20,000 ఆర్థిక సహాయాన్ని మూడు విడతలుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయనుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.14,000, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా రూ.6,000 అందించనుంది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని ఓ. రమాదేవి స్థానిక వార్తాపత్రికలకు వివరాలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయాన్ని పొందాలనుకునే ప్రతి అర్హత కలిగిన రైతు మే 20వ



తేదీ లోపు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో నమోదు చేసుకోవాల్సిన అవసరంఉంది.రైతులుతమ ఆధార్ నంబరు, భూమి వివరాలు మరియు వెబ్‌ల్యాండ్ సమాచారంసరిగ్గా ఉన్నదిగా నిర్ధారించుకొని, ఈ-కెవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి.ఈ పథకాలకు అర్హులైనవారు భూములపై హక్కులు కలిగిన రైతులు మాత్రమే. అయితే, కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసేవారు, స్థానిక సంస్థల శాశ్వత ఉద్యోగులు, నెలకు రూ.10,000కుమించిన పెన్షన్ పొందేవారు, ఆదాయ పన్ను చెల్లించే వారు, రాజ్యాంగబద్ధ పదవులు కలిగిన ఎమ్మెల్యేలు, ఎంపీలు వంటి వారుఈపథకాలకుఅనర్హులనిఆమె తెలిపారు. అర్హత కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సూచించారు.

# టౌన్ బ్యాంక్ లావాదేవీలను పెంచేందుకు కృషి చేయండి

– చైర్మన్,డైరెక్టర్లకు ఎమ్మెల్యే జహ సూచనలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ది మదనపల్లి కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపించాలని చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,డైరెక్టర్లకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచించారు. సోమవారం చైర్మన్ విద్యాసాగర్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే బ్యాంకును సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన టౌన్ బ్యాంక్ సేవలు మరింత విస్తృతం చేయాలన్నారు.అన్ని రకాలరుణాలనువిరివిగాఅందించాలన్నారు.నాదెళ్లవిద్యాసాగర్ గతం లో చైర్మనుగా పనిచేసిన అనుభవం ఉందని,ఆ అనుభవం బ్యాంకు అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అనంతరం చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ బ్యాంకులో ప్రస్తుతం 160 కోట్ల లావా దేవీలు నడుస్తున్నాయన్నారు. 100 కోట్ల డిపాజిట్ల సేకరణ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఎమ్మెల్యే సలహాలు, డైరెక్టర్ల సహకా రంతో బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపిస్తామని,ఇందులో ఖాతా దారులపాత్ర క్రియాశీలక మైందన్నారు. త్వరలోనేశతసంవత్సరఉత్సవాలను ఘనంగా నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాస్కర్ (మహర్షి), డైరెక్టర్లు శ్రీరామ రవికాంత్,జోళపాలెం దేవేంద్ర (చిన్ని),ముక్తియార్ అలీ ఖాన్,సోమ శేఖర్,నాదెళ్ల వెంకటేశ్వర ప్రసాద్, ఆర్.భాస్కర్, డి.నిరంజన్, అలీఖాన్,మేనేజర్ రవిచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర కలిగిన కోనేరులకు మరమ్మత్తులు..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రం నడిబొడ్డులోని పురాతన కోనేరు జీర్ణోద్ధరణ పనులకు సోమవారం ఉపాధి హామీ ఏపీవో అంజనప్ప శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పురాతనచరిత్రకలిగిన కోనేరుల మరమ్మత్తుల పనులకు పచ్చ జెండా ఊపడంతో ఉదయం టిడిపి నాయకుడు తులసిధర్ నాయుడు కోనేరు మరమ్మతు పనులకు పూజలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కోనేరుల మరమ్మత్తు పనులు తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోతంబళ్లపల్లె ఇన్చార్జి జయ చంద్రారెడ్డి సూచనలతో ప్రారంభిం చడం శుభ సూచక మన్నారు. రాష్ట్రం కూటమి పాలనలో ప్రజా సంక్షేమంతో పాటు పారిశుద్ధ్యంపురాతనచరిత్రకలిగినకోనేరుల మరమ్మతులు చేపట్టడం హర్షణీయ మని కొనియాడారు. కోనేరులో కంపచెట్ల తొల గింపు, కూడికతీత, మెట్లు మరమ్మ తులు, చుట్టూ ఫెన్సింగ్, రాతి కట్టడం పనులు చేపట్టడం జరుగుతుందని ఏపీవో తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలోఈసీ మహేష్, మాజీ సర్పంచ్ శంకర, క్షేత్ర సహాయకులు రమేష్, బాలాజీ, సదాశివ,నరసింహులుసిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి

–శాఖా గ్రంథాలయ అధికారి విజయ్ కుమార్

**కలికిరి మేజర్ న్యూస్:** విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలని కలికిరి శాఖ గ్రంథాలయ అధికారి విజయకుమార్ విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. కలికిరి స్థానిక శాఖ గ్రంథాలయం నందు సమ్మర్ క్యాంపు లో భాగంగా విద్యార్థులకి పుస్తక పఠనం మీద ఆసక్తి కలిగించడానికి కథలు చదవడం, కథలు చెప్పడం, సృజనాత్మకతను పెంపొందించడానికి విద్యార్థుల స్థాయిని బట్టి వారికి ఈ సమ్మర్ క్యాంపు నందు ప్రత్యేక పాఠ్యప్రణాళికను సిద్ధం చేసి విద్యార్థులకు బోధించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు విరామ సమయాన్ని సద్వినియోగ పరుచుకునేలాగా రీక్రియే షన్ గేమ్స్ డ్రాయింగ్ నేర్పించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమం ఏప్రిల్ 28 నుంచి జూన్ 6 వరకు జరుగు తుందని గ్రంథాలయ అధికారి తెలియ జేశారు. విద్యార్థులు ఈ వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవా లని కోరారు. విద్యార్థులకు అవసరమైన మెలకువలు చదువులో జ్ఞాపక శక్తిని పెంపొందించడానికి యోగా తరగతులు నిర్వహిస్తున్నారని ఆయన తెలియ జేశారు. విద్యార్థులందరూఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# గ్రామాల దాహార్తి తీర్చేందుకు చమర్తి జల యజ్ఞం

సుండుపల్లిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు – చమర్తి ఆధ్వర్యంలో జల సిరి

**రాజంపేట ,మేజర్‌న్యూస్ :** వేసవిలో ప్రజల దాహార్తి నీ తీర్చేందుకు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు జలయజ్ఞాన్ని ప్రారంభించబోతున్నారు. బుధవారంరాజంపేట నియోజకవర్గం పరిధిలోని సుండుపల్లి, మండలంలో జల యజ్ఞం మొదలుపెట్టి బోర్లు వేసి గ్రామాలలో ప్రజల దాహార్తి నీ తీర్చేందుకు మన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్ రాజు మంచి ఉద్దేశంతో బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్నారు. కావున ప్రతి ఒక్కరూ జల యజ్ఞానికి హాజరై మద్దతు ఇచ్చి ఈ మంచి కార్యక్రమాన్ని విజయవంతంచెయ్యాలనిగ్రామప్రజలు, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయగలరని కోరడమైనది.

# మా భూమిలో అక్రమ రోడ్డును తొలగించండి

స్పందనలో తహసిల్దార్,ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత





**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం పాటూరు పంచాయతీలోని గల సర్వే నెంబరు 653 లో గల 6 ఎకరాల తన భూమి ఉందని, అందులో మాకు తెలియకుండా సిమెంటు రోడ్లు అడ్డం గా వేయడం జరిగిందని మండల తహసిల్దార్ కు , మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని ఆన్సర్ తెలిపారు. సోమవారం స్పందన కార్యక్రమంలో తమకు జరిగిన అన్యాయం పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం జరిగింది అని ఆయన అన్నారు. వైఎస్ఆర్ సీపీ రాజ్య మేడా రఘునాథ రెడ్డి మండల అభివృద్ధి కోసం తన నిధుల కేటాయించారు అని వాటిని కొంత మంది నాయకులు వారి అవసరాల నిమిత్తం, వారికి నచ్చినట్లు రోడ్లు వేసుకొని లక్షలు బిల్లులు చేసుకున్నారు. అలాగే మాకు తెలియకుండా మా భూమి మధ్యలో అడ్డంగా 100 మీటర్ల సిమెంటు రోడ్లు వేయడం జరిగింది అని అన్నారు. గత ప్రభుత్వం అధికారం ఉందని వారికి నచ్చినట్లు గా వ్యవహరించడం వారు చెప్పిందే జరగాల అన్న చెందం గా ఉండేది. నచ్చిన వారికి రెజల్యూషన్ చేసి ఇవ్వడం , పని ఎక్కడ చేయాలని కూడా చూడకుండా చేసిన వారికి బిల్లులు ముట్టజెప్పడం సరా మాములుగా మారిపోయింది అని ఆన్సర్ ఇచ్చిన ఫిర్యాదు కు స్పందించిన తాసిల్దార్ పుల్లారెడ్డి దీనిపై సంబంధిత అధికారుల పంపి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని, ఎవరైతే నిధులు దుర్వినియోగంచేశారోదానికిసంబంధించి కూడా తగు చర్యలు తీసుకు నేలా పై అధికారులు తెలియజేస్తానని చెప్పడం జరిగిందన్నారు.

# అటవీశాఖ అందాలను చూపుతామని యువతకు ఎర...

**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేటలో అన్నమయ్య జిల్లా అటవీశాఖ అధికారి జగన్నాథ్ సింగ్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. తలకోన అటవీ ప్రాంతంలో అక్రమంగా ఏర్పాటు చేసిన ట్రెక్కింగ్ నిర్వాహకుల పై కేసు నమోదు చేసినట్లు అన్నమయ్య జిల్లా అటవీశాఖ అధికారి జగన్నాథ్ సింగ్ అన్నారు. ఇంస్టాగ్రామ్, వాట్సాప్, యూట్యూబ్ ఛానల్స్ లతో అటవీశాఖ అందాలను చూపుతామని యువతకు ఎర వేశారని తెలిపారు. ఒక్కో జంట వద్ద 30 వేల నుంచి 40 వేల వరకూ అక్రమ వసూళ్లు పాల్పడు తున్న సోషల్ మీడియా నిర్వాహకులు సోమశేఖర్, ప్రదీప్, నిఖిత్‌లపై కేసు నమోదు చేశారు. ఇందు లోతలకోన వాటర్ ఫాల్స్ వద్ద పదిమంది అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయితో పాటు మద్యం బాటిల్ లను స్వాధీనంచేసుకున్నారు. అక్రమంగా అడవి లోకి ప్రవేశించి మందు పార్టీలు నిర్వహిస్తే కేసులు తప్పవని జిల్లా అటవీ శాఖ అధికారి జగన్నాథ్ సింగ్ హెచ్చరించినారు.




# 15వ తేదీన ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

– ఎంపీడీవో సుధాకర్ రెడ్డి

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఎస్సీ కార్పొరేషన్ నందు సబ్సిడీ లోన్ కొరకు నమోదు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 15వ తేదీన ఉదయం 10 గంటలకు నుండి ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ఆన్లైన్లో అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుడు అప్లై చేసుకున్న పత్రాలను సంబంధిత డాక్యుమెంట్లను తీసుకొని రావాలని అలాగే ఈ ఇంటర్వ్యూలు చేసేందుకు చుండుపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు,గ్రామ సచివాలయ సిబ్బంది తప్పక హాజరుకావాలని తెలిపారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి – అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్

**రాయచోటి,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు : లక్కిరెడ్డిపల్లి మండలం దిగువ వడ్డేపల్లి గ్రామానికి చెందిన గంగమ్మ తన భర్త 2023లో చనిపోయాడని, తనకు వితంతు పింఛను వచ్చేలా చూడగలరని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. గాలివీడు మండలానికి చెందిన రఘునాధమ్మ తన పింఛనును పునరుద్ధరించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. తంబళ్లపల్లి మండలం కుక్క రాజు పల్లి గ్రామానికి చెందిన సుగుణమ్మ తన భర్త 2023లో చనిపోయాడని, తన కుటుంబ పోషణ కష్టంగా ఉందని, తనకు వృద్ధాప్య పింఛను ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డిసి రాఘవేంద్ర,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## చమర్తి ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర పార్టీ రథసారథి పల్లా పుట్టినరోజు వేడుకలు

### కేక్ కట్ పల్లాకీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాకశాసనసభ్యులుపల్లా శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో భారీ కేకులు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా విశేష సేవలు అందిస్తున్నారని, తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్త ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని దానికి నిదర్శనమేపల్లాశ్రీనివాసరావు అని, ఆయన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవ్వాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని,సంపూర్ణ ఆరోగ్యంతో చెక్కుచెదరని విశ్వాసంతో తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేస్తూ భవిష్యత్తులో తిరుగులేని శక్తిగా తయారు చేసేలా భగవంతుడు అన్ని విధాల వారికి సహకరించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఘనంగా టీడీపీ రాష్ట్ర రథసారథి జన్మదిన వేడుకలు

### మదనపల్లిలో తెలుగు తమ్ముళ్ళతో కలిసి వేడుకలు నిర్వహించిన చమర్తి



**మదనపల్లి,మేజర్న్యూస్ :** టిడిపి రాష్ట్ర రథసారథి, ఆంధ్రప్రదేశ్ టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మదనపల్లి తెలుగుదేశం కార్యాలయంనందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తెలుగు తమ్ముళ్లకు తినిపించి వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఎంతో చరిత్ర ఉన్న తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర అధ్యక్షునిగా సేవలందిస్తున్న పల్లా శ్రీనివాసరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ఒక తెలుగుదేశం కార్యకర్తగా, నాయకునిగా ఆయన పార్టీకి అందించిన సేవలు గాను నేడుఅధ్యక్షునిస్థానంలోఉన్నారని, తెలుగు దేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్త ఉన్నత శిఖరాలకుఎదుగుతారని పల్లా శ్రీనివాసరావు నిదర్శనమనిఆయనతెలియజేశారు. సంపూర్ణ ఆరోగ్యంతో,చెక్కుచెదరనివిశ్వాసంతో తెలుగు దేశంపార్టీనిరాష్ట్రంలోబలోపేతంచేస్తూ భవిష్యత్తులో తిరుగులేని శక్తిగా తయారు చేసేలా భగవంతుడు రాష్ట్ర అధ్యక్షునికి అన్ని విధాల అండగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## బాధిత కుటుంబాలకు చేయూత ముఖ్యమంత్రి సహాయ నిధి

### – సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి



**మదనపల్లి,మేజర్ న్యూస్ :** బాధిత కుటుంబాలకు చేయూత అందిస్తూ,వారి కుటుంబాలకు ఆర్థిక సహాయంఅందజేసితిరిగి గౌరవంగా జీవనం సాగించేలా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడు తుందని రాజంపేటపార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియ జేశారు. సోమవారం మదనపల్లి పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. కొమ్మూరి సోమశేఖర్ 75232/-,కొమ్మూరి మల్లప్ప 63236/- రూపాయల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స చేయించు కోవాలంటే తలకి మించిన భారం అవుతుందని, ఆర్థికంగా అంతంత మాత్రమే ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు. ఈసందర్భంగాలబ్ధిదారులు ముఖ్యమంత్రికి, జగన్మోహన్ రాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు.


## విలేఖరులు కావలెను

**18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.**

**నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.**

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్**

**8897594213, 9515583664**

# భక్తులను అలరించిన భక్తి పాటల కార్యక్రమం



**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** సంబేపల్లి మండలంలో వెలసిన శ్రీదేవరరాయి నల్ల గంగమ్మ తల్లి దేవస్థానం మొలకల పౌర్ణమి జాతర సందర్భంగా సోమవారం మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి, ఆర్.యస్. పూర్ణ చైతన్య మెమోరియల్ ట్రస్టు చిత్తూరు సంయుక్త ఆధ్వర్యంలో నల్ల గంగమ్మతల్లిఆలయప్రాంగణంలో మధ్యాహ్నం1గంటనుండి4 గంటల వరకు గాయనీ గాయకులచే భక్తి గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.నల్ల గంగమ్మ తల్లి పైన భక్తి పాటలతోజాతరపాటలు గాయని గాయకులు చక్కగా పాడి భక్తులను అలరింప చేశారు. మన సంస్కృతి కళా సంస్థ అధ్యక్షులు ఆర్ యస్ పూర్ణ చైతన్య మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపకులు రంగాని సహదేవ నాయుడు నేతృత్వంలోభక్తిపాటలకార్యక్రమం జరిగినది. కార్యక్రమంలో,రాయచోటి, పీలేరు గాయనీ గాయకులు వెంకట శేషయ్య, భాస్కర్ రెడ్డి, సిద్ధమ్మ , రామచంద్ర, లక్ష్మి, పెంచలయ్య, హరినాథ్, రవి, మద్దెరామ చంద్ర, కృష్ణమ నాయుడు ,మునస్వామి రెడ్డి పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో మైనర్ బాలుడుపై కేసు నమోదు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో మైనర్లు అధికసంఖ్యలో ఆటోలు, బైక్ లు నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ క్రమంలో రైల్వే కోడూరు పరిసర ప్రాంతాల్లో సిఐ హేమ సుందర్ తనిఖీ లు చేపట్టగా ఆటో నడుపుతూ ఓ మైనర్ బాలుడు పట్టు పడ్డాడు.అదేవిధంగా ఆ బాలుడుతో పాటు అతనికి ఆటో ఇచ్చిన ఓనర్ పై కూడా కేసు నమోదు చేశారు.ఎవరూ కూడా మైనర్ లకు వాహనాలు, ఆటోలు, బైక్ లు ఇచ్చినా ఓనర్ లపై కేసులు నమోదు చేస్తామని స్థానిక సిఐ తెలిపారు.